TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440




RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : | సంచిక : 31 | 23- 4 - 2024 మంగళవారం | పేజీలు : 6 | వెల.4/-

# కాంగ్రెస్ ఓడితే పథకాలపై ఎఫెక్ట్



- బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు..
- ఆదిలాబాద్ సభలో సీఎం రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్

ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసేందుకు మోదీ.. కేడీ కుట్రలు పన్నారని.. ప్రజలు ఆలోచించి విజ్ఞతతో ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఒకవేళ కాంగ్రెస్ ఓడిపోతే ఆరు గ్యారెంటీ పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మధ్యాహ్నం ఆదిలాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో నిర్మించి తీరుతామన్నారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తామని, ముంపు నిర్వాసితుల అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. 1800 ఎకరాల్లో పొలాలు మునిగే రైతులకు సముచిత నష్ట పరిహారం అందిస్తామన్నారు.కుప్టి ప్రాజెక్టు నిర్మించి.. ఎడారిగా భూములను సస్యశ్యామలం చేస్తామన్నారు.

### 500 బోనస్ ఇస్తాం.. ప్రతి గింజా కొంటాం..

రైతుల వరి ధాన్యాన్ని కొనకుండా కేసీఆర్ ప్రభుత్వం మోసగించిందని రూ. 500 బోనస్‌తో పాటు రైతు పండించిన ప్రతి చివరి గింజను తాము ఇప్పుడు కొనుగోలు చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. ఇంద్రవెల్లి అమరులను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లో యూనివర్శిటీని ఏర్పాటుచేసి మాట నిలబెట్టుకుంటామని అన్నారు. ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను మోడీకేడి కలిసి మూసేశారనీ, ప్రయివేట్ వ్యక్తులతో మాట్లాడి ఆదిలాబాద్ సీసీఐని తెరిపిస్తామన్నారు.

### 48 గంటల్లోనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణ భాగ్యం

అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత కాంగ్రెస్ దేనని అన్నారు.ఇప్పటి వరకు 35కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణించడం గర్వకారణంగా ఉందన్నారు. 40 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. పేదలకు ఇచ్చే ఉచిత కరెంటు వెలుగులు చూసి మోడీకేసీఆర్ కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారనీ ఆయన ఫైరయ్యారు. ఆదిలాబాద్ లో కాంగ్రెస్ గెలవకపోతే పథకాలన్నీ ప్రమాదంలో పడే అవకాశం ఉందనీ విజ్ఞతతో ఓటు వేసి ప్రజా గొంతుక ఆత్రం సుగుణను పార్లమెంటుకు పంపించాలని సభలో సీఎం కోరారు.కాంగ్రెస్ ను ఓడగొడితే పేదలకే నష్టమన్నారు.

### మోదీ.. కేసీఆర్ తోడుదొంగలే

100రోజుల్లో హామీలు నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని సీఎం పేర్కొన్నారు.పదేళ్ళలో హామీలు నెరవేర్చని మోడీ, కేసీఆర్ లను నడిరోడ్డు మీద పాతరేయాలని పిలుపునిచ్చారు.మోడీకి ఓటు వేసిన.. కేసీఆర్ కి ఓటు వేసిన ఒకటే.. ఇద్దరు తోడుదొంగలేనని పేర్కొన్నారు. ఈ ఎన్నికల సభలో మంత్రులు శ్రీధర్ బాబు, ధనసరి సీతక్క, ఎమ్మెల్యే వెడమ బొజ్జు, గడ్డం వినోద్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, కంది శ్రీనివాస్ రెడ్డి, కే శ్రీహరి రావు, ఆడి గజానంద్, కోనేరు కోనప్ప పాల్గొన్నారు.

# విచారణ జరిగినా తీర్పు రాలే!

## కవిత బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరోసారి నిరాశ ఎదురైంది. ఢిల్లీ లిక్కర్ కేసులో సీబీఐ అరెస్టు విషయంలో కవిత వేసిన బెయిల్ పిటిషన్‌పై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు మే 2కు రిజర్వ్ చేసింది. బెయిల్ పిటిషన్‌పై ఆమె తరఫున న్యాయవాది వాదనలు వినిపించారు. మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలన్నారు. అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి మెటీరియల్ లేదని కోర్టు దృష్టికి తెచ్చారు.. ఆధారాలు లేకుండానే సీబీఐ అరెస్ట్ చేసిందని వాదించారు. ఈడీ కస్టడీలో ఉన్నా.. సీబీఐ ఎందుకు అరెస్ట్ చేసిందో వివరణ ఇవ్వలేదన్నారు. ఈడీ కష్టడీలో ఉండగా అరెస్ట్ చెయ్యాల్సిన అవసరం లేదని కోర్టుకు వివరించారు.

### ఇరు వర్గాల వాదనలు..

కాగా, ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీకి స్టార్ క్యాంపైనర్ అని, ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నామని ఆమె తరఫున న్యాయవాది కోర్టు ముందు వాదనలు వినిపించారు. ఎన్నికల సమయంలో రాజకీయ కక్షతోనే ఈ అరెస్ట్ జరిగిందని న్యాయమూర్తికి తెలియజేశారు. చిదంబరం జడ్జిమెంట్ విషయాన్ని ప్రస్తావిస్తూ ఏడేళ్ల లోపల పడే శిక్ష ఆధారాలకు అరెస్ట్ అవసరం లేదన్నారు. కానీ, కవిత అరెస్టుకు సరైన కారణాలు లేవని వాదనల్లో పేర్కొన్నారు. అనంతరం సీబీఐ తరపు న్యాయవాది తన వాదనలు కొనసాగిస్తూ.. "కవితకు బెయిల్ ఇవ్వొద్దు. ఆమె బయటకు వస్తే కేసును, సాక్షులను ప్రభావితం చేయగలుగుతారు. లిక్కర్ కేసులో కీలక వ్యక్తిగా ఉన్నారు" అని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును మే 2వ తేదీకి రిజర్వ్ చేసింది. ఇదిలా ఉంటే.. ఈడీ అరెస్టులో ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ కొనసాగుతోంది. సీబీఐ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన న్యాయస్థానం.. ఈడీ కేసులో ఎలాంటి తీర్పు ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది.

## పద్మ అవార్డు గ్రహీతలకు అవార్డుల ప్రదానం..



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డు గ్రహీతలకు పురస్కారాలను అందించారు. సోమవారం (ఏప్రిల్ 22) సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం రాష్ట్రపతి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు దేశంలోనే రెండో అత్యున్నత పౌర పురస్కారం అయిన పద్మవిభూషణ్ పురస్కారాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అందజేశారు.టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ విభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. వెంకయ్యనాయుడు, చిరంజీవిలతో పాటు సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ (మరణానంతరం), ప్రముఖ నటి వైజయంతీమాల, సుప్రసిద్ధ నాట్య కళాకారిణి పద్మ సుబ్రహ్మణ్యం పద్మవిభూషణ్ కు ఎంపికయ్యారు.

## మల్లన్నకు ప్రణమిల్లి..



- సతీసమేతంగా శ్రీశైలం వచ్చిన టీడీపీ అధినేత
- స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు

శ్రీశైలం:

శ్రీశైల మహా క్షేత్రంలోని శ్రీ భ్రమరాంబ దేవి మల్లికార్జున స్వామి దంపతులను సోమవారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, భువనేశ్వరి దర్శించుకున్నారు. శ్రీశైలంలో ఆది దంపతులను దర్శించుకునేందుకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో సుండిపెంటకు చేరుకున్నారు. సుండిపెంట హైలిప్యాడ్ నుంచి ప్రత్యేక కాన్వాయ్‌లో రోడ్డు మార్గంలో వారు శ్రీసాక్షిగణపతిస్వామిని దర్శించుకున్నారు. అనంతరంశ్రీశైలంచేరుకున్నారు. వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీశైలం ఆలయ రాజగోపురానికి చేరుకున్న చంద్రబాబు, భువనేశ్వరికి ఆలయ మర్యాదలతో వేద పండితులుస్వాగతం పలికారు. అనంతరం ద్వాజస్తంభానికి నమస్కరించి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి దంపతులను దర్శించుకుని మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు ప్రసాదాలు, శేష వస్త్రాలు, చిత్రపటాన్ని అందజేశారు. కాగా, నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం టీడీపీ మాజీ ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు.. బీసీ జనార్ధన్ రెడ్డి. ఏరాసు ప్రతాప్ రెడ్డి ఉమ్మడి జిల్లాలఘనస్వాగతం పలికారు.



# మావోయిస్టుల సరెండర్

- పోలీసులకు లొంగిపోయిన ఆరుగురు కీలక దళ సభ్యులు
- 14 నుంచి 18 ఏళ్లుగా అజ్ఞాత వాసం
- వీరిపై 75 కేసులు నమోదు
- ముగ్గురిపై రివార్డుల ప్రకటన
- దళంలో కీలక నేతలు
- జన స్రవంతిలో కలవండి
- డీఐజీ విశాల్ గున్ని పిలుపు

(విశాఖ క్రైం,

నిషేధిత (సీపీఐ) మావోయిస్టు దళానికి చెందిన ఆరుగురు కీలక దళ సభ్యులు విశాఖ పోలీసులకు లొంగిపోయారు. వీరంతా దళంలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్నారు. వీరిపై పలు రివార్డులు ఉన్నాయి. విశాఖ రేంజి డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో సౌత్ బస్తర్ డివిజన్, దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ ప్రాంతంలో పని చేస్తున్న ఈ ఆరుగురు అజ్ఞాత మావోయిస్టులు విశాఖ డీఐజీ విశాల్ గున్ని, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఎదుట లొంగిపోయారు.

### మావోయిస్టుల వివరాలు..

చత్తీస్ గఢ్ సుకుమా జిల్లా కుంట బ్లాక్ గగన్ పల్లి గ్రామానికి చెందిన కుహరం మిథిలేష్ అలియాస్ రాజు(37) డివిజనల్ కమిటీ సభ్యుడు, కిస్టారం ఏరియా కమిటీ సెక్రెటరీ, ఇతడిని పట్టిస్తే రూ.5 లక్షల నజరానాను ప్రభుత్వం ప్రకటించింది. ఇతను 18 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నారు. ఏపీ, ఛత్తీస్ గఢ్, తెలంగాణా రాష్ట్రాల సరిహద్దుల్లో నాలుగు సార్లు ఎదురు కాల్పులు, పోలీస్ బలగాలపై దాడులు, 3 హత్యలు సహా 30కి పైగా కేసులు ఉన్నాయి. ఛత్తీస్ గఢ్, సుకుమా జిల్లా, కిస్టారం బ్లాక్, సున్నంపెంట గ్రామానికి చెందిన బరసి మాసా(30) పీపుల్స్ వార్ ఏరియా కమిటీ సభ్యుడు కాగా ఇతడిని పట్టిస్తే రూ.4 లక్షల నజరానా చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. 14 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. 3 ఎదురు కాల్పులు, పోలీస్ బలగాలపై దాడులు, 3 హత్యలతో తో కలిపి 20 కి పైగా కేసులు ఉన్నాయి. వెట్టి భీమా (32) కుంట ఏరియా కమిటీ సభ్యుడు. నాలుగు లక్షల రివార్డు ఉంది. 18 ఏళ్లు అజ్ఞాత వాసం చేశాడు. 4 ఎదురు కాల్పులు, 2 పోలీస్ క్యాంప్ లపై దాడి కలిపి 25కి పైగా కేసులు ఉన్నాయి. పాలమడుగు గ్రామానికి చెందిన వంజమ్ రామే అలియాస్ (28) జనతన సర్కార్ ఏరియా కమిటీ సభ్యురాలిగా కిస్టారం ఏరియా కమిటీలో పని చేశారు. ఆమెపై కూడా నాలుగు లక్షల రివార్డు ఉంది. 15 ఏళ్లు అజ్ఞాతంలో ఉంది. జనతన్ సర్కార్ కమిటీలో పని చేస్తూ అనేక మందిని మావోయిస్టు పార్టీ లోనికి రిక్రూట్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించింది.

### జన స్రవంతిలో కలవండి

విశాఖడీఐజీ విశాల్ గున్ని, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ.. మావోయిస్టులు అజ్ఞాతం వీడి జన స్రవంతిలో కలవాలని చెప్పారు. ప్రజాస్వామ్యంలో తమ డిమాండ్ల సాధన కోసం న్యాయపరంగా పోరాటం చేయాలని తెలిపారు. పలు అసాంఘిక ఘటనలతో ప్రభుత్వాన్ని అస్థిరపరిచే వ్యవహార శైలిని వీడాలని సూచించారు. లొంగిపోయిన మావోయిస్టుల అభ్యున్నతికి అన్ని విధాల ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు.

## మాధవీలతకు హగ్.. ఏఎస్సై సస్పెండ్

లోక్ సభ ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన ఘటనలో సైదాబాద్ ఏఎస్ఐ ఉమాదేవిపై వేటు పడింది. ఈ మేరకు సస్పెండ్ చేస్తూ హైదరాబాద్ సీపీ శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ఇటీవల పాతబస్తీలో ప్రచారంలో ఉన్న బీజేపీ హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థి మాధవీలతను ఆమె ఉమాదేవి ఆలింగనం చేసుకున్నారు. మాధవీలతను ఉమాదేవి హగ్ చేసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు.



ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ టికెట్ దక్కించుకున్న నరసాపురం ఎంపీ రఘురామకృష్ణ రాజు నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఉండి ఎమ్మార్వో ఆఫీసులో రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ ర్యాలీలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడు మంతెన రామరాజు కూడా పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలపై సీఎస్ సమీక్ష..



హైదరాబాద్, :

రానున్న రోజుల్లో వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రమంతా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందుజాగ్రత్త చర్యలకు పూనుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జల వనరుల్లో నీటి నిల్వలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, అందుబాటులో ఉన్న నిల్వలు, అవసరాలకు మధ్య తేడాలను గుర్తించి జిల్లాల వారీగా ఎన్నటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు. వచ్చే నెల రోజుల పాటు రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని నిషితంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నీటి సరఫరాలో అంతరాయాలు రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ అంశంపై సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్, నీటిపారుదల, పంచాయితీ రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితిని ముందుగా అంచనా వేస్తేనే సమస్యలు తలెత్తకుండా చూడగలమని అన్నారు. సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజధాని నగరంలో నీటి పరిస్థితిని ప్రస్తావిస్తూ సంబంధిత సీజీఎంలు ముందస్తు అనుమతితో మాత్రమే నిర్వహణ పనులు చేపట్టాలని, ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ తాగునీటి సరఫరా చేయాలని ఆదేశించారు. సీజీఎంలు ప్రతిరోజూ తమ పరిధిలోని మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి నీటి సరఫరాను పర్యవేక్షించాలన్నారు. అదే విధంగా మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులు కూడా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. నాగార్జునసాగర్ నుంచి నీటి పంపింగ్ ఇప్పటికే ప్రారంభమైందని, మే నెలాఖరు వరకు రాష్ట్రంలో తాగునీటి సరఫరాకు ఎలాంటి లోటు ఉండదని అధికారులు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కృత్రిమ కొరత సృష్టించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సీఎస్ అధికారులను హెచ్చరించారు.



## నారాయణ స్కూల్ లో ఘనంగా ఈ చాప్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ :**

పట్టణంలోని నారాయణ స్కూల్ లో సోమవారం ఈ చాప్స్ విభాగంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.స్టీఫెన్?సన్,వరంగల్ జోన్ డీజీఎం రిజ్వాన,ఆర్.ఐ వేణు కుమార్ హాజరయ్యారు.ప్రైమరీ విభాగంలో ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని,విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెడల్స్,సర్టిఫికెట్స్ బహుకరించారు.ముఖ్య అతిథి ఎం.స్టీవెన్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు ఉన్నతమైన ఆస్తుల కన్నా ఉత్తమమైనది విద్యను అందించాల్సిందిగా సూచించారు.ఆర్.ఐ వేణు కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమమైన ఫలితాలను సాధించేలా కృషిచేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రిగ్మం బిస్వకర్మ,ఈ ఛాంప్స్ కోఆర్డినేటర్ హారిక,హై స్కూల్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ,సాఫ్ట్ స్కిల్స్ ఇంచార్జ్ లక్పతి,వైస్ ప్రిన్సిపల్ దీప్తి,శ్రీలేఖ, అకాడమిక్ డీన్ విక్రం,ఏవో బి.ఎన్ చారి,విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపురం గ్రామ బీజేపీ బూత్ నూతన కమిటీ ఎన్నిక



**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

బీజేపీ నర్మెట్ట మండల అధ్యక్షులు ధారవత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో నర్మెట్ట మండల కేంద్రంలోని అమ్మాపురం గ్రామంలో బీజేపీ నూతన బూత్ కమిటీలు నియమించారు.అనంతరం వారు మాట్లాడుతూ అమ్మాపురం గ్రామంలో 139 బూత్ అధ్యక్షుడు గా గంగం గాల్ రెడ్డి,140 బూత్ అధ్యక్షలుగా కుంటి మోహన్ లను నూతన గ్రామ బూత్ అధ్యక్షులుగా అధ్యక్షులుగా నియమిచడం జరిగిందన్నారు.బీజేపీ కి బూత్ అధ్యక్షులే పట్టుకొమ్మలాంటి వారని ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ఒక సైనికుడి వలె పని చేయాలన్నారు.నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించాలని అన్నారు.ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కాబోతున్నారని,మోడీ కి కానుకగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించి పార్లమెంటుకు పంపాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.గత పది సంవత్సరాలలో మచ్చలేని నాయకుడిగా ప్రధాని నరేంద్ర మోడీ పని చేశారని కావున ప్రతి ఒక్కరూ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుక్క అనిల్ కుమార్,దళిత మోర్చ మండల అధ్యక్షులు బుచ్చల కొమురెల్లి,బూత్ ప్రధాన కార్యదర్శి జంపాల సైదులు,బూత్ ఉపాధ్యక్షులు చంద్రారెడ్డి,బూత్ నాయకులు భైరవుని రాజు,శ్రీనివాస్ రెడ్డి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ళలో అలసత్వాన్ని సహించం

**- సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు**
**- డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



ధాన్యం కొనుగోళ్లలో అలసత్వాన్ని సహించేది లేదని డిసిసి అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.గత ఏడు రోజులుగా జనగామ వ్యవసాయ మార్కెట్ లో క్రయ విక్రయాలు నిలిచిన దృష్ట్యా రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే సత్వర పరిష్కారం చేయాలని కొనుగోలు చేయడం కోసం జనగామ జిల్లా కలెక్టర్ ని కొమ్మూరి సంప్రదించి వెంటనే మార్కెట్ తెరిచే విధంగా రైతులు పడుతున్నటువంటి ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఇట్టి విషయమై రైతు సంఘాలు,వ్యాపారులు,ప్రభుత్వ అధికారులతో సోమవారం చర్చించారు.నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు మార్కెట్ ఓపెన్ చేసి గత ఏడు రోజులుగా పేరుకుపోయినటువంటి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతులందరికీ కూడా న్యాయం చేయాలని తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి,ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను చెల్లించి రైతులకు న్యాయం చేయాల్సిందిగా అధికారులను కోరడం జరిగిందన్నారు.ఈ విషయమై జనగాం జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి గత ఏడు రోజులుగా నిలువ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం చర్యలు ప్రారంభించారన్నారు.సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు గేట్లు తెరుస్తామని కొనుగోలు చేస్తామని వారు తెలపడం జరిగిందన్నారు.రైతాంగ సమస్యలపై పూర్తి సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి సహకరించినటువంటి జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ జాయింట్ కలెక్టర్ అలాగే ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించినటువంటి రైతు సంఘం నాయకులకు ట్రేడర్స్ కి కొమ్మూరి కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని విక్రయించుకోవాలి



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్,అధికారులు



కొనుగోలు కేంద్రం వద్ద వడ్ల తేమ శాతం పరిశీలిస్తున్న కలెక్టర్,అధికారులు

**- పీహెచ్సీలో ఓపీ సేవలను పెంచాలి**
**- ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన**
**- అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలి**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లాలోని తరిగొప్పుల మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రికార్డు రూంను పరిశీలించారు.అలాగే రికార్డులను తనిఖీ చేసి,వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధరణి పెండింగ్ దరఖాస్తుల గురించి ఆరా తీశారు.పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ధరణికి సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి,సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు.

**అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పరిశీలన.....**

అనంతరం స్థానిక (తరిగొప్పుల మండలం) కేజీబీవీ (బాలికల) పాఠశాలను సందర్శించి,అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను పరిశీలించారు.త్రాగునీరు, మరుగుదొడ్లు,ప్రహరీ గోడ,గేట్, విద్యుత్,తదితర మౌలిక వసతుల గురించి ఆరా తీశారు.మధ్యాహ్న భోజన పథకం కింద పిల్లలకు అందించే భోజనం గురించి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన భోజనాన్ని చిన్నారులకు అందించాలని సిబ్బందికి సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్......**

తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామంలోని ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి,ధాన్యం తేమ శాతం 17 లోపు ఉండాలని వివరించారు.దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు.అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర (ఏ గ్రేడ్ – రూ. 2203,కామన్ గ్రేడ్ – రూ. 2183) పొందాలని తెలిపారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని స్థానిక వాసి అయిన రైతు నరేష్ స్పందిస్తూ తమకు అర ఎకరం పొలం ఉందని,పండించిన ధాన్యాన్ని విక్రయించుకునేందుకు ఈ నెల 21వ తేదీన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురాగా, తేమ శాతం ఎక్కువగా ఉన్నందున 17 శాతానికి రావాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల సూచనల మేరకు కొనుగోలు కేంద్రంలో ఆరబోసినట్లు తెలియజేశారు.ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేవని, అధికారులు సహకారం అందిస్తున్నారని, ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు వివరించారు.


**నర్మెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్.......**

నర్మెట్ట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి,తనిఖీ చేశారు.ఔషధ నిల్వలు,ఓఆర్ఎస్ ప్యాకెట్ ల గురించి ఆరా తీశారు.పీహెచ్సీలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు.రక్తపరీక్షలు సరైన విధంగా నిర్వహించాలని తెలిపారు.ఈ పరిశీలనలో మండల తహసీల్దార్ కిష్టయ్య,ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి,పీహెచ్సీ మెడికల్ అధికారి డా.స్టెల్లా,సంబంధిత సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బిబి.ఆర్ అంబేద్కర్ చిత్రపటన్ని గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేత

**గజ్వేల్,జగదేవపూర్,ఏప్రిల్,22,మనసాక్షి గొంతుక**

భవిష్యత్తును అంచనావేసి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని జగదేవపూర్ మండలం బిజీ వెంకటాపూర్ గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి దేవయ్యకు గ్రామపంచాయతీ సెక్రెటరీ వెంకన్న మరియు తాజా మాజీ సర్పంచ్ మంజుల రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువసేన యూత్ సభ్యులు అందజేయడం జరిగింది.గత 14 తేదీన ప్రపంచ మేధావి జ్ఞానానికి ప్రతీక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు గ్రామంలో నిర్వహించారు.అనంతరం సోమవారం రోజున గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయన గుర్తుగా చిత్రపటాన్ని అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అరిగే భాను మాట్లాడుతూ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు విలువలను మరియు భారత రాజ్యాంగం గురించి దేశ ప్రజలకు ఉన్నత ప్రభుత్వ అధికారులు అవగాహన



కల్పించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో చెక్కల పరమేశ్వర్,పోకల బాబు,చెక్కల వెంకటేష్,అరిగే భాను,యాదగిరి, బాబు,పరమేష్,ప్రశాంత్, నవీన్,కనకయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే..

**- కాంగ్రెస్ బిజెపిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు**
**- రూ.100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి సేవ చేస్తాం..**
**- బిఆర ఎస్ పార్టీ మండల నాయకులు కుమ్మరి కనకయ్య**

**గజ్వేల్,జగదేవపూర్,ఏప్రిల్,22,మనసాక్షి గొంతుక**



మెదక్ లోక్‌సభ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్,ప్రస్తుత ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి గెలవడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కుమ్మరి కనకయ్య అన్నారు. సోమవారం జగదేవపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుమ్మరి కనకయ్య మాట్లాడుతూ గతంలో సిద్దిపేట జిల్లాకు కలెక్టర్‌గా పనిచేసి జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన వెంకట్రామిరెడ్డికి ప్రజల మద్దతు అన్నివేళలా ఉంటుందని తెలిపారు.మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి పేరును మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మెదక్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసే ఇతర పార్టీలకు కనీసం ఓటు అడిగే అర్హత కూడా లేదన్నారు.పదవుల కోసం పాకులాడిన చరిత్ర బీజేపీ అభ్యర్థిది అయితే ప్రగతి కోసం కష్టపడ్డ చరిత్ర వెంకట్రామిరెడ్డిదని కొనియాడారు.మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి హరీష్ రావుల కృషితో ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధిలో ముందు వరసలో నిలిచిందన్నారు.బిఆర్ఎస్ హాయంలో జరిగిన అభివృద్ధి, పూర్తయిన ప్రాజెక్టులు బీఆర్ఎస్ పార్టీని మెదక్ పార్లమెంట్ స్థానంలో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు.అమలకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు.ఓట్ల కోసం అధికారం కోసం బిజెపి ఎవరి మధ్యనైనా చిలికను సృష్టించగలరని,ప్రపంచంలోనే విస్తరించే ఏకైక పార్టీ బిజెపి పార్టీ అని అబద్ధాల ప్రచారం చేస్తున్నారని.అన్నారు దేవుడీ పేరు ఉపయోగించి అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు.దేవుడు అందరికీ దేవుడే అని చెప్పారు.మెదక్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్టపడి బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తామన్నారు. వెంకట్రామిరెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని చెప్పారు.

## పేద ప్రజలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**






**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ దండేపల్లి మండలం**


పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టిందని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వినోద్ పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీయులు అన్నారు. దండేపల్లి మండలం మ్యాదరి పేట లోని ఫంక్షన్ హాల్ లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో వారు కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గత బి ఆర్ ఎస్ 10 ఏళ్లలో సంక్షేమ పథకాల పేరిట కెసిఆర్ కుటుంబం కోట్లాది రూపాయలు దోచుకుందని బి ఆర్ ఎస్ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని వారు పేర్కొన్నారు కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమ చూసి జీర్ణించుకోలేక దుష్ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు రైతుల రుణమాఫీ ఆగస్టు 15లోగా పూర్తి చేయబోతున్నట్లు మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు దండేపల్లి మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు మండలంలోని పలు గ్రామాల్లోని బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులను కుల సంఘాల నాయకులు ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ శ్రీనివాస్ జెడ్పిటిసి గెడ్డం నాగరాణి త్రిమూర్తి ఎంపీటీసీలు ముత్యాల శ్రీనివాస్ తోట మోహన్ నలిని కంది సతీష్ హేమలత మణెమ్మ మాజీ వైస్ ఎంపీపీ ఆకుల రాజేందర్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రవీణ రెడ్డి మాజీ ఎంపీపీ శకుంతల నాయకులు గడ్డం రామచందర్ తాజా మాజీ సర్పంచ్లు ఎల్తపు శ్రీనివాస్ హెచ్ సెల్ మండల అధ్యక్షులు ఆరేపల్లి రమేష్ నాయకులు మేడ దయాకర్ సంతపూర్ రాజన్న బత్తుల రమేష్ జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# షాద్‌నగర్‌లో కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



మన సాక్షి గొంతుక/ షాద్ నగర్ ప్రతినిధి:-

షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా వీధి కుక్కలు స్వైర విహా రం చేస్తున్నాయి . పిల్లలు , వృద్ధులు , మూగజీవాలపై దాడులు చేస్తున్నాయి . ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అటువైపు నుండి వస్తున్న చిన్నారిపై శునకాలు గుంపులుగా దాడి చేశాయి. ఇంటి సమీపంలో ఉన్న కెమెరాలో దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. దీంతో చిన్నారి వెంటనే ఆస్పత్రికి తరలించారు . కాగా , పట్టణంలో ప్రతి వీధిలో పదుల సంఖ్యలో కుక్కలు ఉన్నాయి . కాలనీలో మనిషి కనిపిస్తే చాలు అమాంతం మీద పడి దాడులు చేస్తున్నాయి. ఈ సంఘటన మరువక ముందే ఫరూఖ్ నగర్ మండలం కొండన్నగుండెం లో గున్న



మల్లయ్య అనే రైతు వద్ద ఉన్న మేకల మందపై కుక్కలు దాడి చేయడంతో 15 మేకలు మృతి చెందాయి. దాదాపు 3 లక్షల వరకు నష్టం వాటిలిందని వాపోయాడు. తమను ప్రభుత్వ పరంగా, ప్రజా ప్రతినిధులు సహాయ సహకారాలు అందించాలని కోరారు. రైతులకు కంటికి కునుకు లేకుండా చేస్తున్నాయని ఆందోళనా వ్యక్తం చేస్తున్నారు. దీంతో కుక్కల బెడదను నివారించాలని పలుమార్లు పురపాలక సంఘానికి ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . పట్టణంలోని పలు కాలనీలలోని కుక్కలు వీరంగం సృష్టిస్తున్నాయి . ప్రస్తుతం రాష్ట్రవ్యా ప్తంగా కొనసాగుతున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో కుక్కల 5 బెడదను నివారించడానికి ప్రత్యేక నిధులు కేటాయించిన విషయం తెలిసిందే . కానీ ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై పలువురు విమర్శిస్తున్నారు . కుక్కల దాడిలో ప్రాణాలు పోతే కూడా అధికారులకు పట్టదా అంటూ మండిపడుతున్నారు . దీనిపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వీధికుక్క లను నివారించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

# 23న హనుమాన్ శోభాయాత్ర

మన సాక్షి గొంతుక/కూకట్పల్లి/ ప్రతినిధి

విఠల్..



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 23న హనుమాన్ శోభాయాత్రను నిర్వహిస్తున్నట్లు శ్రీ వీర హనుమాన్ ఉత్సవ కమిటీ చైర్మన్ విజిత్ వర్మ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వాల్ పోస్టర్లను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మధ్యాహ్నం ఒకటి గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం సాయంత్రం ఐదు గంటల నుంచి హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమవుతుంది. అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,

# పిడుగు పాటుకు పాడి గేదలు మృతి జీవనోపాధి కోల్పోయిన పాడి రైతు

మన సాక్షి గొంతుక /ప్రతినిధి మొయినాబాద్ రూరల్



పిడుగు పాటుకు గుర్రై రెండు బర్లు చనిపోయిన ఘటన మొయినాబాద్ మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నమంగళారం గ్రామానికి చెందిన గునుగుర్తి సత్యనారాయణగౌడ్ నిరుపేద కుటుంబానికి చెందిన వాడు జీవనోపాధి కోసం రెండు బర్లను కొని వాటిని మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు అయితే ఆదివారం రాత్రి పిడుగుపాటు పడటం తో రెండు బర్లు అక్కడి కాక్కడే మరణించాయి సోమవారం ఉదయం సత్యనారాయణ వెళ్లే సమయానికి రెండు బర్లు చనిపోయి ఉన్నాయి ఈ ఘటనతో ఆ నిరుపేద కుటుంబం మొత్తం కన్నీటి పర్యాంతం అయ్యారు ఇంకా ఒకటి రెండు నెలల్లో రెండు బర్లు ఈనుతాయని తమ కష్టాలు తీరుతాయని ఆశతో ఉన్న ఆ కుటుంబాన్ని ఈ పిడుగుపాటు ఆశలను చిన్నా భిన్నం చేసింది ప్రభుత్వం చొరవ చూపి ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు జీవించడానికి ఎలాంటి ఆధారం లేని ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నాము.

# బద్రి కిచెన్స్' హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

– పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్



తెలంగాణ బ్యూరో /ఏప్రిల్ 22 (మన సాక్షి గొంతుక)

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన బద్రి కిచెన్స్ హెూటల్ ను సోమవారం షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని హెూటల్ యజమాని రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఉపాధి మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాని రవికుమార్ ను ఆయన అభినందించారు. అనంతరం రవికుమార్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా హెూటల్ ముందు నూతనంగా ఏర్పాటు చేసిన పాన్ షాప్ ను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఎంపీటీసీలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహా యాదవ్, కాంగ్రెస్ నాయకులు జిల్లెల బాల్ రెడ్డి, చించేటి కృష్ణ, నర్సింలు, లింగం, జంగయ్య, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు..

## అడిషనల్ కలెక్టర్ మోతీలాల్





మన సాక్షి గొంతుక ప్రతినిధి/దండేపల్లి, :

రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందికి గురి చేయవద్దని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)సభావత్ మోతీలాల్ అన్నారు. సోమవారం మండలం లోని లింగపూర్ లో గలా రాంలక్ష్మణ్ రైస్ మిల్లు ను తనిఖీ చేశారు. రైస్ మిల్లు కు వచ్చే లారీ ల నుండి వెంట వెంట వరి ధాన్యం బస్తాలను అన్లోడ్ చేసుకోవాలన్నారు. వడ్లలో తప్ప తాలు, మట్టి రాళ్లు లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. సాంపిల్ గా కొన్ని వడ్లను వర్కర్స్ చే సెరిగిపిచ్చారు.



# ఎన్నికల అబ్జర్వర్ సాయన్ దెబర్మ కు స్వాగతం పలికిన కలెక్టర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ( ఎన్నికల వ్యయ పరిశీలకులు) సాయన్ దెబర్మ కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మర్యాదపూర్వకంగా మొక్క అందించి స్వాగతం పలికారు. సోమవారం జిల్లాకు విచ్చేసిన ఎన్నికల అబ్జర్వర్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం పార్లమెంట్ ఎన్నికలపై అధికారులతో చర్చించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల అధికారులు,పోలీసు అధికారులు నిఘా పెంచాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డిసిపి సీతారాములు,ఆర్డీవోలు కొమరయ్య,వెంకన్న,నోడల్ అధికారి పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నామినేషన్

## కార్యక్రమాన్ని పాల్గొని జయప్రదం చేద్దాం

## బండి గోపాల్ యాదవ్ శంషాబాద్ మునిసిపల్ వైస్ చైర్మన్

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో



శంషాబాద్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు నమస్కారం ఏప్రిల్ 23వ తేదీ మంగళవారం ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి నామినేషన్ ఉదయం 10:30 గంటలకు ఉన్నందున అందరూ ఉదయం 9:30 గంటలకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ దగ్గర గ్యాదరై ఆర్డిఓ ఆఫీస్ దగ్గరికి బయలుదేరడం జరుగుతుంది ఇదే మా ఆహ్వానం ,చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్, రాష్ట్ర నాయకులకు, కౌన్సిలర్లకు. కోఆప్షన్ మెంబర్లకు , నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు, పిఎసిఎస్ డైరెక్టర్లకు, కాంటెస్టెడ్ కౌన్సిలర్లకి, పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులకు, పార్టీ వార్డు అధ్యక్షులకు,పార్టీ సీనియర్ నాయకులకు, పార్టీ ముఖ్య నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ఇదే మా ఆహ్వానం, అందరూ హాజరై ఈ యొక్క నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని నా యొక్క మనవి. ( దయచేసి అందరూ మీ మీ యొక్క వార్డుల నుండి కార్యకర్తలను పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయగలరని బండి గోపాల్ యాదవ్,శంషాబాద్ మున్సిపల్ వైస్ చెర్మన్, కోరడం జరుగుతుంది.

# భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే..

## జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్

మన సాక్షి గొంతుకప్రతినిధి/బచ్చన్నపేట మండలం.



బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే అని అన్నారు. అలాగే రేపు భువనగిరి బిజెపి అభ్యర్థి బుర నర్సయ్య గౌడ్ నామినేషన్ వేయడం జరుగుతుందని,ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్. జయశంకర్ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు,డాక్టర్ కె లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు. కాబట్టి బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, మండల సీనియర్ నాయకులు సీతారాములు, భాస్కర్, పాల్గొన్నారు.

# దేశం సురక్షితంగా వుండాలంటే మోదీ సర్కార్ రావాలి

## బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



దేశం సురక్షితంగా ఉండాలంటే మరొక్క సారి మోడీ సర్కార్ రావాలని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆర్మీకి అధిక ప్రాధాన్యత ఇచ్చి రిటైర్డ్ సైనికులకు వన్ నేషన్ వన్ ఫెన్షన్ తీసుకు వచ్చారని తెలిపారు. గతంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశం ఇప్పుడు ఐదో స్థానంలోకి వచ్చిందంటే అది నరేంద్రమోదీ చేసిన కృషి ఫలితమేనని అన్నారు. మూడోసారి నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థలో భారత దేశం మూడో స్థానంలోకి వస్తుందని స్పష్టం చేశారు. గతంలో భారత దేశాన్ని పట్టించేకునే వారే లేరని,కానీ నేడుప్రపంచమంతా మోడీ వైపు చూస్తుందన్నారు. దేశాల మధ్య యుద్ధాల నివారణ కోసం సైతం మన మోడీనిఆశ్రయిస్తున్నారంటే ఇది మన భారతీయులందరికీ గర్వకారణమని వెల్లడించారు. బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి మోడీ ని మూడోసారి ప్రధానిగా చేయాలని,ప్రతి బీజేపీ కార్యకర్త కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం ముమ్మరం చేయాలని అన్నారు.

# ఓటరు అవగాహనపై స్వీప్ కార్యక్రమాలు




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ఓటర్లను చైతన్యపరచడం కోసం స్వీప్ కార్యక్రమాలు జిల్లాలో విస్తృతంగా జరుగుతున్నాయి. సోమవారం నాడు జిల్లాలోని చౌడారం కేజిబివి విద్యార్థినులచే స్థానిక బస్ స్టాండ్ లో ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించే పాటతో ఓటరు లిస్టులో పేరు ఎలా చూసుకోవాలి,ఓటరు పేరు ఏ పోలింగ్ బూత్ లో ఉన్నది,ఓటు అవశ్యకతను వివరించడం,నిజాయితీగా ఓటు వేయాలనే సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్ కుమార్,డీఈఓ రాము,గౌసియా బేగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## బద్రి కిచెన్స్' హెూటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

**- పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**

తెలంగాణ బ్యూరో /ఏప్రిల్ 22 (మన సాక్షి గొంతుక)

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన బద్రి కిచెన్స్ హెూటల్ ను సోమవారం షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని హెూటల్ యజమాని రవికుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ యువత స్వయం శక్తితో ఉపాధి మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాని రవికుమార్ ను ఆయన అభినందించారు. అనంతరం రవికుమార్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులను శాలువాతో సన్మానించారు. అదేవిధంగా హెూటల్ ముందు నూతనంగా ఏర్పాటు చేసిన పాన్ షాప్ ను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఎంపిటీసీలు కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహా యాదవ్, కాంగ్రెస్ నాయకులు జిల్లెల బాల్ రెడ్డి, చించేటి కృష్ణ, నర్సింలు, లింగం, జంగయ్య, కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల అబ్జర్వర్ సాయన్ దెబర్మ కు స్వాగతం పలికిన కలెక్టర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ ( ఎన్నికల వ్యయ పరిశీలకులు) సాయన్ దెబర్మ కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మర్యాదపూర్వకంగా మొక్క అందించి స్వాగతం పలికారు.సోమవారం జిల్లాకు విచ్చేసిన ఎన్నికల అబ్జర్వర్ జిల్లా అధికారులతో సమావేశమయ్యారు.అనంతరం పార్లమెంట్ ఎన్నికలపై అధికారులతో చర్చించారు.నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల అధికారులు,పోలీసు అధికారులు నిఘా పెంచాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్,డిసిపి సీతారాములు,ఆర్డీవోలు కొమరయ్య,వెంకన్న,నోడల్ అధికారి పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ సెంటర్ యజమాని అనుమానాస్పద మృతి

గజ్వేల్,జగదేవపూర్,ఏప్రిల్,22,మన సాక్షి గొంతుక



సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల కేంద్రంలోని రాంరెడ్డి చికెన్ మార్కెట్ యజమాని మహిపాల్ రెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందాడు.చికెన్ సెంటర్ లోనే మృతదేహం లభ్యం. మృతుడు తూప్రాన్ కు చెందిన వ్యక్తి గా గుర్తింపు..సంఘటన స్థలానికి సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ తో కలిసి సి ఐ మహేందర్ రెడ్డి చేరుకుని క్లోస్ టీం తో దర్యాప్తు చేపట్టారు.నిందితుల వివరాలు తెలియాల్సి ఉంది అన్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నామని,ఎస్ఐ,సిఐ తెలిపారు.

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు..





**అడిషనల్ కలెక్టర్ మోతీలాల్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/దండేపల్లి, : రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందికి గురి చేయవద్దని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ)సభావత్ మోతీలాల్ అన్నారు. సోమవారం మండలం లోని లింగపూర్ లో గలా రాంలక్ష్మణ్ రైస్ మిల్లు ను తనిఖీ చేశారు.రైస్ మిల్లు కు వచ్చే లారీ ల నుండి వెంట వెంట వరి ధాన్యం బస్తాలను అన్లోడ్ చేసుకోవాలన్నారు.వడ్లలో తప్ప తాలు, మట్టి రాళ్లు లేకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. సాంపిల్ గా కొన్ని వడ్లను వర్కర్స్ చే సెరిగిపిచ్చారు.

## ట్రాక్టర్ లోడుకు 35 కిలోల బాదుడు

**- జనగామ జిల్లాలో మిల్లర్ల మాయాజాలం**
**- తరుగు పేరిట 2 కిలోల ధాన్యం కోత**
**- కూలీల ఖర్చుకు ఒకొక్క బస్తాకు రూ.10**
**- చెక్ ఇస్తే నూటికి రూ.2 కమీషన్**
**- మిల్లర్లకు వరంలా మార్కెట్ బంద్**



జనగామ, ఏప్రిల్ 22

జనగామ మార్కెట్యార్డులో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలివి. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హెచ్చరికలు ఏమాత్రం పనిచేయడం లేదని, చర్యలు తీసుకుంటామంటూ చేస్తున్న హెచ్చరికలు సైతం ఏమాత్రం ప్రభావం చూపలేకపోతున్నాయని చెప్పేందుకు ఇవి అద్దం పడుతున్నాయి. ధాన్యం అమ్ముకొనేందుకు అన్నదాతలు పడుతున్న కష్టాల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. రైస్ మిల్లర్లు, వ్యాపారులు, దళారులు, చిల్లరకాంట నిర్వాహకులు ఎవరికి తోచిన విధంగా వారు రైతులను దోచుకుంటున్నారు. కొనుగోళ్లు లేక, కొన్నా మద్దతు ధర రాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శ్రమకు తగిన ఫలితం లేక ఉసూరుమంటున్నారు. జనగామ మార్కెట్లో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడం జిల్లాలోని మిల్లర్లకు వరంలా మారింది. 12 రోజులుగా కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు నేరుగా మిల్లుల్లోకి వెళ్లి తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మార్కెట్లో మద్దతు ధరకు మాత్రమే కొనాలన్న నిబంధన పెట్టిన జిల్లా అధికార యంత్రాంగం కండ్లు మూసుకున్నదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**తూకంలో మోసం.. ధరలో దగా :** మిల్లుల్లో కొనుగోళ్లపై అధికారికంగా ఎలాంటి రికార్డులు ఉండవు. తక్పట్టీ ఇవ్వరు. తెల్ల కాగితంపై అంకెలు, సంఖ్యలు తప్ప అమ్మినట్టు, కొన్నట్టు ఎలాంటి ఆధారం లేకుండా కొనుగోళ్లలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మద్దతు ధర రూ.2200 చెల్లించాల్సిన మిల్లర్లు క్వింటాలుకు రూ.1800 నుంచి రూ.1900 మించి కొనడంలేదు. మార్కెట్ ట్రేడ్ లైసెన్స్ ఉన్నప్పటికీ యార్డుకు వచ్చి కొనని వ్యాపారులు బయట ఇష్టారాజ్యంగా కొంటున్నారు. ఒక్కో ట్రాక్టర్ లోడుకు 35 కిలోల చొప్పున బాదుతున్న మిల్లర్లు ధాన్యం తరుగు పేరిట బస్తాకు మరో 2 కిలోల కోత విధిస్తున్నారు. కూలీల ఖర్చుల కింద బస్తాకు రూ.10, అమ్ముకున్న వెంటనే డబ్బులు కావాలంటే రూ.2 చొప్పున కమీషన్ కట్చేసి చెక్ రాసి ఇస్తున్నారు. మార్కెట్లో కొంటే క్రయ విక్రయాలకు సంబంధించిన రికార్డు చూపాల్సి ఉంటుంది. అదే చిల్లర కాంటాలు, మిల్లుల్లో కొనుగోలు చేస్తే ఇలాంటివి అవసరం లేదు కాబట్టే అటు మిల్లుల్లోనూ, ఇటు బయట చిల్లర కాంటా వ్యాపారుల వద్ద కూడా ఇదే రకమైన దోపిడీ కొనసాగుతున్నది.

**రైతుల సొమ్ము రియల్ ఎస్టేట్లోకి :** జనగామ జిల్లాలో రైస్ మిల్లర్లు కస్టమ్ మిల్లింగ్ (సీఎంఆర్) బియ్యాన్ని ప్రభుత్వానికి నిర్దేశించిన గడువులో తిరిగి ఇవ్వకుండా బయట అమ్ముకొని వ్యాపారాలకు సొమ్ము మళ్లిస్తున్నట్టు తెలిసింది. ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యాన్ని మిల్లింగ్ చేసిన జిల్లాలోని కొందరు రైస్ మిల్లర్లు బయటి మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముకుంటే, ఇంకొందరు బియ్యానికి అధిక ధర పలికే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ జేబులు నింపుకొంటున్నారు. అక్కడ తక్కువ ధరకు లభించే బియ్యాన్ని ఇక్కడకు తీసుకొచ్చి సీఎంఆర్ కింద ఎఫ్సీఐకి పెడుతున్నట్టు తెలిసింది. జిల్లాలో రైస్ మిల్లర్లు 54,225 టన్నుల కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఇచ్చింది 22,142 మెట్రిక్ టన్నులు (సుమారు 40శాతం) మాత్రమే. అంటే ఇంకా మిల్లర్లు బకాయి పడ్డది 32,083 టన్నులు(60శాతం). ఈ ఏడాది ఇవ్వాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని వచ్చే ఏడాది వరకు ఇవ్వకుండా బకాయి పెట్టి, ముందుగానే అమ్ముకుంటూ వచ్చిన సొమ్మును రియల్ ఎస్టేట్, కన్స్ట్రక్షన్ రంగాలకు పెట్టుబడి పెట్టడం లేదా వడ్డీ వ్యాపారం చేస్తూ ఏడాది ప్రజల సొమ్ము అప్పనంగా వాడుకుంటున్నట్టు ఆరోపణలున్నాయి.

## భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే..

**జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్**



మన సాక్షి గొంతుకప్రతినిధి/బచ్చన్నపేట మండలం.

బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి కోట మీద ఎగిరేది బిజెపి జెండానే అని అన్నారు. అలాగే రేపు భువనగిరి బిజెపి అభ్యర్థి బుర నర్సయ్య గౌడ్ నామినేషన్ వేయడం జరుగుతుందని,ఈ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్. జయశంకర్ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు,డాక్టర్ కె లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతియ అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు. కాబట్టి బచ్చన్నపేట మండల కేంద్రంలో ప్రతి గ్రామం నుండి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్, బీజేవైఎం మండల అధ్యక్షులు బంగారు మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కనకయ్య, బిజెపి జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ గద్దరాజు, మండల సీనియర్ నాయకులు సీతారాములు, భాస్కర్, పాల్గొన్నారు.

## కారు గుర్తుకే మా మద్దతు

**రాష్ట్ర టైలర్ల సంఘం అధ్యక్షుడు గాలి తిరుపతి.**

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రాష్ట్ర టైలర్ల సంఘం అధ్యక్షుడు గాలి తిరుపతి మాట్లాడుతూ, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్, ను కలిసి మద్దతు తెలిపారు.

అనంతరం వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో బిఆర్ఎస్ బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిందని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రజలకు రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి వారి అభివృద్ధికి పాటుపడ్డాడని, అందుకోసమే బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపు తున్నామని, బిఆర్ఎస్, ఎంపీ అభ్యర్థిక్యామ మల్లేష్ ను 50 వేల మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు.



# బాలికలే టాప్

- పదో తరగతి ఫలితాలు వెల్లడించిన విద్యాశాఖ
- ఏపీ వ్యాప్తంగా 86.69 శాతం స్టూడెంట్స్ పాస్
- ఇందులో బాలికలు 89.17 శాతం
- బాలురు 84.32 శాతం
- 4.27 లక్షల మందికి ఫస్ట్ క్లాస్
- రెసిడెన్షియల్ స్కూళ్లల్లో హ్యాపీ హ్యాపీ
- 98.43 శాతం రికార్డు
- 2803 పాఠశాలల్లో 100 శాతం
- 17 స్కూళ్లల్లో సున్నా శాతం
- పార్వతీపురం 87.47 శాతంతో అగ్రస్థానం
- శ్రీకాకుళం 84.53 శాతంతో ద్వితీయ స్థానం
- 79.43 శాతంతో కడప మూడో స్థానం
- మే 23 నుంచి సప్లమెంటరీ పరీక్షలు
- ఇక ఆన్‌లైన్‌లోనే రీకౌంటింగ్.. రీ వెరిఫికేషన్

## ఏపీ టెన్త్‌లోనూ బెస్ట్‌గా నిలిచారు

, అమరావతి

ఏపీలో విద్యాసంవత్సరం ముగింపునకు ముందే పదో తరగతి ఫలితాలను విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. 2024 విద్యా సంవత్సరంలో నిర్వహించిన టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో బాలికలే సత్తా చాటారు. పార్వతీపురం జిల్లా విద్యార్థులు అత్యధిక శాతంతో టాప్‌లో నిలబడితే.. కర్నూలు జిల్లా విద్యార్థులు ఆఖరి స్థానంలో నిలిచారు. ఇక.. ఇంటర్మీడియెట్ పరీక్షల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన కృష్ణా, ఎన్టీఆర్, విశాఖ, గుంటూరు జిల్లాల పదో తరగతి విద్యార్థులు కాస్త వెనకబడ్డారు. విశాఖ 8వ స్థానం, కృష్ణా 11వ స్థానం, ఎన్టీఆర్ జిల్లా 14వ స్థానం, గుంటూరు జిల్లా 16 స్థానంలో నిలిచాయి. విద్యాశాఖ పరీక్షల



విభాగం డైరెక్టర్ డి.దేవానంద రెడ్డి సోమవారం పదో తరగతి పరీక్షల ఫలితాలను విడుదల చేశారు.

### బాలికలదే హవా..

ఏపీలో 11,645 పాఠశాలల్లో పదో తరగతి చదివిన 6,16,615 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా.. 5,34,574 మంది (86.69 శాతం) ఉత్తీర్ణులయ్యారు. 84.32 శాతం బాలురు ఉత్తీర్ణులు కాగా , 89.17 శాతం బాలికలు పాస్ అయ్యారు. బాలుర కంటే 4.85 శాతం మంది బాలికలు అధికంగా ఉత్తీర్ణులయ్యారు. బాలురు 3,14, 610 మంది పరీక్షలకు హాజరు కాగా.. 2,65, 267 మంది ఉత్తీర్ణులయ్యారు. 3,02,005 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా. 2,69,307 మంది ఉత్తీర్ణులయ్యారు. 4,27,067 మంది ఫస్ట్ క్లాస్‌లో, 73,200మంది సెకండ్ క్లాస్‌లో, 34,307 మంది తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

### ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఉత్తీర్ణత కళ..

2803 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణతను సాధించగా 17 పాఠశాలల్లో సున్నా ఫలితాలు నమోదు అయ్యాయి. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ స్కూళ్లు 98.43 శాతం అత్యధిక ఉత్తీర్ణత సాధించాయి. ఇక జిల్లా పరిషత్ హైసూళ్లు, మున్సిపాలిటీ హైస్కూళ్లు, ప్రభుత్వ సాయంతో నడిచే ఎయిడెడ్ స్కూళ్లల్లో ఫలితాలు పర్వాలేదనిపించినా.. జాబితాలో ఆఖరి స్థానంలో నిలిచాయి.

### సప్లమెంటరీకి రెడీ..

ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన చెందొద్దని, సప్లమెంటరీ పరీక్షలు రాసుకునే వెసులుబాటు ఉందని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. అంతేకాకుండా పరీక్షలన నిర్వహణకు షెడ్యూల్ కూడా ప్రకటించారు. మే 24 నుంచి జూన్ 3 వరకూ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌తో సంబంధం లేకుండా సప్లమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 24 నుంచి ఏప్రిల్ 30 లోపు పరీక్ష ఫీజు చెల్లించాలి. మే 1వ తేదీ నుంచి మే 23వ తేదీలోపు అపరాద రుసుముతో ఫీజు చెల్లించవచ్చు.

### రీకౌంటింగ్.. రీ వెరిఫికేషన్

తక్కువ మార్కులు వచ్చాయనుకునే విద్యార్థులు సబ్జెక్టుల వారీగా రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 23 (మంగళవారం) నుంచి ఏప్రిల్ 30వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతి సబ్జెక్టు జవాబు పత్రం రీకౌంటింగ్‌కు రూ.500, ప్రతి సబ్జెక్టు రీ వెరిఫికేషన్‌కు రూ.1000 చొప్పున ఫీజు చెల్లించాలి. తమ దరఖాస్తులను సంబంధిత ప్రధానోపాధ్యాయుడికి సమర్పించాలని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

# అబోర్ట్ కంపల్సరీ!

- లైంగికదాడితో బాలికకు గర్భం
- అబార్షన్‌కు ఆదేశించిన సుప్రీంకోర్టు
- ఆ గడువు ముగిసిందంటూ కేంద్రం వాదన
- బిడ్డను కంటే కుమార్తె జీవితం నాశనమవుతుందన్న తల్లి
- డాక్టర్ల సలహా తీసుకుని అబోర్ట్‌కు ఆదేశాలిచ్చిన ధర్మాసనం

లైంగికదాడికి గురికావడంతో గర్భం దాల్చిన ఓ 14 ఏళ్ల బాలిక అబార్షన్ కోసం సోమవారం సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తన కుమార్తెకు అబార్షన్ చేయించేందుకు బాంబే హైకోర్టు పర్మిషన్ ఇవ్వకపోవడంతో బాధితురాలి తల్లి అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. వైద్యపరంగా అబార్షన్ చేసేందుకు ఉన్న సమయం దాటిపోవడంతో బాధితురాలి అబార్షన్‌ను బాంబే హైకోర్టు తోసిపుచ్చింది. అయితే.. ఆ బాలిక ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాల్సిందిగా ఈ నెల 19వ తేదీన జరిగిన విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

### ఇప్పుడా చాన్స్ లేదన్న న్యాయవాది..

కాగా, అంతకుముందు ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదించారు. లైంగిక దాడి బాధితురాలు ప్రస్తుతం 28 వారాల గర్భంతో ఉందన్నారు. మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ప్రకారం పెళ్లైన మహిళలతో పాటు రేప్ బాధితులు, మైనర్లు, దివ్యాంగులు 24 వారాల్లోగా తమ గర్భాన్ని అబార్షన్ ద్వారా తొలగించుకునే చాన్స్ ఉందన్నారు. అయితే.. ఈ బాలికకు ఆ చాన్స్ లేదని వాదించారు.. బాలిక తల్లి తరఫు వాదనను కొనసాగించిన లాయర్ అబార్షన్ చేయకుంటే ఆ



మైనర్ బాలిక జీవితం పూర్తిగా నాశనమవుతుందన్నారు.. కాగా, విచారణ సందర్భంగా వైద్య నివేదికలో డాక్టర్లు పేర్కొన్న అంశాలను సర్వోన్నత న్యాయస్థానం పరిగణనలోకి తీసుకుంది. గర్భాన్ని కొనసాగిస్తే అది ఆ బాలిక శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని డాక్టర్లు తమ నివేదికలో తెలిపారు. దీంతో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దీవాలాతో కూడిన ధర్మాసనం బాలిక అబార్షన్‌కు అనుమతి ఇచ్చారు.



# మొయిజ్జు వైపే మొగ్గు చూపారు!

- ఎన్నికల్లో అధికార పార్టీ విజయం
- 93 స్థానాలకు.. 66 స్థానాల్లో పాగా
- అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుకే పట్టంకట్టిన ప్రజలు
- ఎలక్షన్స్‌లో ముగ్గురు మహిళల విజయ కేతనం

మాల్దీవుల పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జుకు చెందిన పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ భారీ విజయాన్ని సాధించింది. మాల్దీవ్స్ పార్లమెంటులో మొత్తం 93 సీట్లుండగా ఇప్పటి వరకు 86 స్థానాలకు ఫలితాలు విడుదలయ్యాయి. అందులో 66 స్థానాలను పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైనదాని కంటే ఆ పార్టీ ఎక్కువ సీట్లను కైవసం చేసుకుంది. మరో ఏడు నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతున్నట్టు సమాచారం అందుతోంది.

### 369 మంది అభ్యర్థులు పోటీ..

మాల్దీవులలో ఉన్న 93 పార్లమెంటు స్థానాల్లో ఆదివారం పోలింగ్ జరిగింది. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపును ప్రారంభించారు. అయితే.. చైనాకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మొయిజ్జుకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్షలా మారగా.. చైనా వైపు మొయిజ్జు మొగ్గుచూపడాన్ని ప్రజలు సమర్థిస్తున్నట్లు తాజా ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పీఎన్సీ, మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీతో సహా ఆరు పార్టీలకు చెందిన 368 మంది అభ్యర్థులు పోటీ చేశారు. అదేవిధంగా మొత్తం 41 మంది మహిళలు పోటీ చేయగా కేవలం ముగ్గురు మాత్రం విజయం సాధించారు.

# ఆ రిక్రూట్‌మెంట్ చట్ట విరుద్ధం

## 23, 753 మంది ఉద్యోగాలు రద్దు

- కోల్‌కతా హైకోర్టు సంచలన తీర్పు
- స్కూల్ రిక్రూట్‌మెంట్ అతిపెద్ద కుంభకోణంగా నిర్ధారణ
- బెంగాల్‌లో మమతా సర్కార్‌కు పెద్ద దెబ్బ
- 2016 నాటి ప్యానెల్ రద్దు చేసిన ధర్మాసనం
- గ్రూప్- సీ, గ్రూప్- డీ నియామకాలు చెల్లవన్న న్యాయస్థానం
- 2016 నుంచి తీసుకున్న జీతాన్ని వెనక్కి ఇవ్వాలి
- 12 శాతం వడ్డీతో నాలుగు వారాల్లో చెల్లించాలని ఆదేశం

పశ్చిమ బెంగాల్‌లోని మమతా బెనర్జీ ప్రభుత్వానికి పెద్ద షాక్ తగిలింది. బెంగాల్ స్కూల్ రిక్రూట్ మెంట్ కుంభకోణంపై సోమవారం తీర్పు వెలువరిస్తూ కలకత్తా హైకోర్టు డివిజన్ బెంచ్ 2016 నాటి మొత్తం ప్యానెల్‌ను రద్దు చేయాలని ఆదేశించింది. 9, 10, 11, 12వ తరగతిలో గ్రూప్ సీ, గ్రూప్ డీలో స్కూల్ సర్వీస్ కమిషన్ చేసిన నియామకాలన్నీ చట్టవిరుద్ధమని తెలిపింది. దీని ద్వారా ఎంపికైన 23 వేల 753 మంది ఉద్యోగాలను రద్దు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతే కాకుండా ఇప్పటి వరకూ వారు తీసుకున్నజీతం నాలుగు వారాల్లోగా 12 శాతం వడ్డీతో కలిపి తిరిగి ఇవ్వాలి అని న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.

### కొత్త నియామకాలు వెంటనే చేపట్టాలి..


అలాగే, దీంతో పాటు జీరో పోస్టులపై కొత్త నియామకాలు ప్రారంభించాలని స్కూల్ సర్వీస్ కమిషన్‌ను కలకత్తా హైకోర్టు ఆదేశించింది. దీనిపై సీబీఐ దర్యాప్తు కొనసాగించవచ్చని, ఈ కేసులో ఎవరినైనా కస్టడీలోకి తీసుకోవచ్చని కోర్టు పేర్కొంది. 23 లక్షల మంది అభ్యర్థుల ఓఎంఆర్ షీట్లను మళ్లీ మూల్యాంకనం చేయాలని న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. రానున్న 15 రోజుల్లో కొత్త నియామకాలపై తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు అధికార యంత్రాంగానికి తెలిపింది.







# శ్రీలీల ట్రెండీ లుక్

డ్యాన్సింగ్ స్టైల్‌తో ప్రత్యేకించి అభిమానులను సంపాదించుకుంది శ్రీలీల. గుంటూరు కారంలో కుర్చీ మడతపెట్టి పాటతో మరింతగా మాస్ లో కనెక్టయింది ఈ బ్యూటీ. ధమాకా, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ సహా పలు చిత్రాల్లో నటించిన శ్రీలీల తన ప్రతిభతో అభిమానులను ఆకర్షించింది. తాజాగా ఈ బ్యూటీ బెంగళూరు నుండి ఫ్యాషన్ బ్రాండ్ ప్రారంభోత్సవంలో, హైదరాబాద్‌లో ఇనార్బిట్ మాల్‌లో మూడవ అవుట్‌లెట్ ను ప్రారంభోత్సవంలో కనిపించింది. స్టోర్ లాంచ్ లో శ్రీలీల స్పెషల్ డిజైనర్ లుక్ లో కనిపించింది. నిజానికి గ్లామర్ ఇండస్ట్రీని డామినేట్ చేస్తూ ఎందరో యువతులకు ఇన్‌స్పిరేషన్‌గా నిలిచిన శ్రీలీల ఎప్పుడూ స్టైల్ స్టేట్‌మెంట్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంది. తాజాగా తాను ఎంపిక చేసుకున్న దుస్తులు సౌకర్యం కోసం ప్రాధాన్యత.. అని శ్రీలీల చెప్పింది. ఈ కొత్త లుక్ లో ఎంతో స్పెషల్ గా కనిపిస్తున్న ఈ బ్యూటీ.. డిజైనర్ లుక్ కి అభిమానులు ఫిదా అయిపోతున్నారు.



# కలర్ ఫుల్‌గా..

ఆర్‌ఎక్స్ 100 చిత్రంలో బోల్డ్ రొమాన్స్ తో పాయల్ రాజ్ పుత్ ఒక రేంజ్ లో రచ్చ చేసింది. తొలి చిత్రంలోనే బోల్డ్ గా నటించి మెప్పించడంతో ఓవర్ నైట్ క్రేజ్ సొంతం చేసుకుంది పాయల్ రాజ్ పుత్. దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వంలోనే పాయల్ మరోసారి నటించింది. పాయల్ ప్రధాన పాత్రలో నటించిన మంగళవారం చిత్రం ఇటీవల విడుదలై మంచి విజయం సాధించింది. పాయల్ రాజ్ పుత్ మరోసారి బోల్డ్ గా అదరగొట్టేసింది అని కథాంశం చాలా కొత్తగా ఉందని ప్రశంసలు దక్కాయి. అలాగే విజువల్, ఇతర టెక్నికల్ అంశాలు అద్భుతంగా ఉన్నాయని ప్రేక్షకుల నుంచి రెస్పాన్స్ వచ్చింది. ఎట్టకేలకు పాయల్ రాజ్ పుత్ కి అవసరమైన హిట్ పడింది. తాజాగా పాయల్ రాజ్ పుత్ సోషల్ మీడియా కలర్ ఫుల్ అవుట్ ఫిట్ లో మెరిసిన ఫొటోస్ షేర్ చేసింది. పాయల్ రాజ్ పుత్ ఈ ఫొటోస్ లో ఎంతో అందంగా అంటూ యువతని ఆకర్షిస్తోంది.




# పిచ్చెక్కిస్తున్న కేతకీ అందాలు

ఆకాష్ పూరి హీరోగా నటించిన రొమాంటిక్ మూవీ తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కేతిక శర్మ. మొదటి సినిమా కమర్షియల్ గా నిరాశ పరిచిన కూడా అదృష్టం కొద్ది అవకాశాలు వచ్చాయి. రొమాం టిక్ లో అందాల విందు చేసినందుకు గాను లక్ష్య సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. రొమాంటిక్ బ్యూటీ కేతిక శర్మ లక్ష్య కూడా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిం ది. అయినా కూడా ఆమె వెంటే అదృష్టం ఉండటం తో మెగా హీరో వైష్ణవ్ తేజ్ మూవీ రంగ రంగ వైభవంగా లో నటించే అవకాశం ను దక్కించుకుంది. ఆ సినిమా కూడా కేతిక కి నిరాశే మిగిల్చింది. హీరోయిన్ గా కేతిక శర్మ కి హిట్ పడక పోవడంతో ఆఫర్లు లేకుండా పోయాయి. అయితే సోషల్ మీడియా లో మాత్రం కేతిక సందడి కొనసాగుతూనే ఉంది. అందాల ఆరబోత ఫోటోలను రెగ్యులర్ గా షేర్ చేస్తూ ఉండటంతో ఫాలోవర్స్ సంఖ్య భారీగానే పెంచుకుంది. తాజాగా ఈ రొమాంటిక్ బ్యూటీ ఇలా రొమాంటిక్ ఫోజ్ ఇచ్చింది. క్లీ వేజ్ షో తో స్విమ్మింగ్ పూల్ వద్ద చాలా స్టైల్ గా, కూల్ గా ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది.




# బాప్ రే రత్తాలు

పలు చిత్రాల్లో హీరోయిన్ గా నటించిన రాయ్ లక్ష్మి గ్లామర్ రోల్స్ లో మెప్పించింది. లేడి ఓరియెంటెడ్ చిత్రాలు చేస్తూనే ఐటెం సాంగ్స్ లో కూడా మెరుస్తోంది. పలు చిత్రాల్లో హీరోయిన్ గా నటించిన రాయ్ లక్ష్మి గ్లామర్ రోల్స్ లో మెప్పించింది. లేడి ఓరియెంటెడ్ చిత్రాలు చేస్తూనే ఐటెం సాంగ్స్ లో కూడా మెరుస్తోంది. 34 ఏళ్ల రాయ్ లక్ష్మి దాదాపు 15 ఏళ్ల క్రితమే చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. తొలి చిత్రం నుంచే రాయ్ లక్ష్మి గ్లామర్ గా కనిపించడం ప్రారంభించింది. క్రమంగా రాయ్ లక్ష్మి క్రేజ్ పెరుగుతూ వచ్చింది. చాలా చిత్రాల్లో హీరోయిన్ గా మెరిసిన రాయ్ లక్ష్మి ఆ తర్వాత స్పెషల్ సాంగ్స్ తో కూడా పాపులర్ అయింది. ఖైదీ నెంబర్ 150 లో చిరు సరసన రాయ్ లక్ష్మి 'రత్తాలు' అనే సాంగ్ లో చిందులేసింది. దీనితో అప్పటి నుంచి అభిమానులు రాయ్ లక్ష్మిని ముద్దుగా రత్తాలు అని పిలుస్తున్నారు. తాజాగా రాయ్ లక్ష్మి బ్లాక్ డ్రెస్ లో గ్లామర్ ఒలకబోస్తూనే సూపర్ స్టైలిష్ గా ఫోజులు ఇచ్చింది. రాయ్ లక్ష్మి లేటెస్ట్ లుక్స్ కి యువత హార్ట్ ఎమోజీలతో కామెంట్స్ చేస్తున్నారు.



# ఈషా ట్రీట్..

బాలీవుడ్ నటి ఈషా గుప్తా బోల్డ్ లుక్స్‌కి ప్రత్యేకించి ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియాల్లో ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లకు జనాదరణ అసాధారణం. తాజాగా రేసీ ఫోటోషూట్ నుండి రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన ఇషా గుప్తా.. ఫోటో లీక్‌లతో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. 38 ఏళ్ల ఇషా హాట్ ఇమేజెస్ బంచ్ ని పోస్ట్ చేసింది. ఈ ఫోటోషూట్ లో పాస్టెల్ నియాన్ గ్రీన్ ప్యాంట్‌సూట్ స్ట్రాప్‌లెస్ టాప్ లో ఇన్నర్ అందాలు వెదర్ ని హీటెక్కించాయి. దీనికి హాయ్ అని సింపుల్ క్యాప్షన్ ఇచ్చింది ఈషా.




# శ్రీయా గ్లామర్ షో రచ్చ రచ్చ

తెలతెల్లని పూసలు కెంపులతో డిజైన్ చేసిన ఈ ప్రత్యేకమైన వస్త్రంలో శ్రీయ శరణ్ ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. శ్రీయ ఇటీవలి ఫోటోషూట్ల లోనే ఇది ది బెస్ట్. ప్రఖ్యాత పీకాక్ మ్యాగజైన్ లేటెస్ట్ కవర్ పేజీ కోసం శ్రీయ ఇలా హొయలు పోయింది. ఈ ప్రత్యేకమైన ఫోటోషూట్లో రకరకాల భంగిమలతో మతులు చెడే ట్రీట్ ఇచ్చింది అందాల శ్రీయ. అంతర్జాలంలో ఇది వైరల్ గా మారుతోంది. ఎప్పటిలానే శ్రీయ బోల్డ్ అటెంప్ట్ ఇది. శ్రీయ ఎంపిక చేసుకున్న ఈ గవ్వలు పూసల డిజైన్ నిజంగానే యూనిక్ గా కనిపిస్తోంది. నిజంగా అంత అందంగా ఈ డిజైనర్ లుక్ లో ఒదిగిపోయింది శ్రీయ. ఈ స్పెషల్ డిజైనర్ టాప్ లో శ్రీయ హొయలు మతులు చెడగొడుతున్నాయి.